చెరువులో పడి మహిళ మృతి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని చోటుచేసుకున్నది. ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోస్గి గ్రామానికి చెందిన కావాలి వెంకటమ్మ ,మండల కేంద్రంలోని శుక్రవారం తిప్పరిని కుంటలో మహిళ మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా కోస్గి గ్రామానికి చెందినట్లు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | జూలై 27. 2024 | www.navatelangana.com

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంతో పాటు,నంచర్ల, జూలపల్లి,గాదిర్యాల్ గ్రామాలలో శుక్రవారం పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాల ఊరేగింపుతో తరలి వచ్చారు పోచమ్మ నామస్మరణతో,అమ్మవారికి బోనాలు, కోళు ., నైవేద్యంగా ఎత్తుకొని అమ్మవారికి సమర్పిం చారు. తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



అభివృద్ధి యే మా లక్ష్యం ..ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అభివృద్ధి యే మా లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వీరన్న పేట, వార్డ్ నెంబర్ 14 లో సాధారణ నిధులు 10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్‌ను ప్రారంభించి, కోయిలకొండ ఎక్స్ రోడ్డు దగ్గర సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందిచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం వీరన్నపేటలోని వార్డు లో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బండి మల్లేష్, రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం హామీలతో మైనార్టీలను మభ్యపెట్టింది : ఫయాజ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

గత రాష్ట్ర ప్రభుత్వం హామీలతో మైనార్టీలను మభ్యపెట్టిందని జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి. ఫయాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.3వేల3కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు ఇంత పెద్దమొత్తంలో బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యారంగానికి కూడా అధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. మైనార్టీలకు అధికంగా నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్అలీ, మైనార్టీసెల్ రాష్ట్ర కన్వీనర్ పీర్ మహ్మద్ సాధిక్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా ' కాంగ్రెస్' : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబార్లకు అత్యధిక నిధులు కేటాయించారని ఆయన గుర్తు చేశారు, దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని కేటాయింపులు వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 72 వేల కోట్లు కేటాయించామన్నారు. రైతులను రుణ విముక్తులను చేసిన రేవంత్ రెడ్డి గారికి మనమంతా రుణపడి ఉన్నామని, సంక్షేమానికి 47 వేల కోట్లు కేటాయించడం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ సుందర్ రాజ్, నయాబ్ తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సిజె బెనహర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, గోవింద్ , ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో గారడీల బడ్జెట్ : కాంగ్రెస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత 2024 ..2025 పూర్తిస్థాయి బడ్జెట్ లో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు శరవేగంగా అభివృద్ధి చేసేందుకు పెద్దపీట వేశామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.మొత్తం బడ్జెట్లో నాలుగో వంతు వ్యవసాయానికే కేటాయించడం రైతుల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాము తెలుస్తుందన్నారు.వ్యవసాయ రంగానికి 70.5 9 కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రుణమాఫీ కోసం 31 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నాటి నుండి నేటి వరకు 179143 ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించినట్లు వారు వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 1285 కోట్లు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 715 కోట్లు బీమా ప్రాజెక్టు 83.4 కోట్లు నెట్టెంపాడు ప్రాజెక్టుకు 411.74 కోట్లు , సంఘం బండ 1087.9 ఒక కోట్ల , ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన పాలమూరు ఉమ్మడి జిల్లాలోని కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఇప్పటికే నిధులు కేటాయించి శరవేగంగా పనులు జరుగుతున్నట్లు వారు వెల్లడించారు.విలేకరుల సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ పిజె బెనహర్ గిరిజన సంఘం అధ్యక్షులు శేఖర్ నాయక్ ,సాయిబాబా, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఫయాజ్ పాల్గొన్నారు.

గిరిజనులను మోసం చేసిన కాంగ్రెస్ : తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ- రాజాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నిటినీ 100 రోజుల్లో అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్ లో ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా గిరిజనులకు మోసం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. భీమ్లా నాయక్ , ఎస్. చందర్ నాయక్ లు ఒక ప్రకటనలు విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందని అన్నారు. హామీలలో కొన్నిటినైనా అమలు చేయడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన గిరిజనులకు గుండు సున్నా ఇచ్చి ద్రోహం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమీ లేదని నిరూపించిందన్నారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో గిరిజన సంక్షేమానికి 17,056 కోట్లు కేటాయించామని గొప్పగా చెప్పడం వాస్తవం కాదని అన్నారు.బడ్జెట్లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

మతోన్మాద బీజేపీని అడ్డుకుందాం: సీపీఐ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తున్న బీజేపీని అడ్డుకోవడానికి ప్రజలంతా సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని విష్ణు కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల సమితి సభ్యుల 2 రోజుల రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా యం.బాల్ నరసింహ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం భక్తి పేర ప్రజలను మభ్య పెట్టడమేనన్నారు. ప్రజల నమ్మకాన్ని ఓట్ల రూపంలో సొమ్ము చేసుకోవడంలో బిజెపిది అందవేసిన చేయని ఆయన విమర్శించారు. పట్టణాల్లో, గ్రామాల్లో పండుగలు పేరిట ప్రజలను ఏకం చేయడానికి స్వార్థ రాజకీయ ప్రయోజనాలే కారణమన్నారు. ప్రతి పండుగలో ముందు ఉంటూ మహిళల్లో భక్తి పేరిట బిజెపి రాజకీయ విషాన్ని నింపుతూ లాభపడుతూ వస్తుందన్నారు. ఈ విషయాలన్నింటినీ సిపిఐ కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి వారి రాజకీయ ఎత్తుగడలను పసిగట్టి అడ్డుకోవడానికి ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ వనపర్తి సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు, నారాయణపేట జిల్లా కార్యదర్శి సిహెచ్ కొండన్న గద్వాల జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, హెచ్.ఆనంద్ జీ.ఎస్.ఎం.డి. ఫయాజ్, కేశవులు, సీపీఐ నాయకులు పి. సురేష్,డి. రాము, సి.రాజు, వెంకటేష్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది నెలలు కృష్ణమ్మ వడిలో ..

సంగమేశ్వరం

- సంగమేశ్వర ఆలయాన్ని తాకిన కృష్ణమ్మ
- జూరాల నుండి నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీరు.
- 46 గేట్ల ద్వారా నీరు విడుదల
- మరో మూడు రోజుల్లో గుడి పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరే అవకాశం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సంగమేశ్వర ఆలయాన్ని కృష్ణా జలాలు చుట్టుముట్టడంతో ఆలయం బయట వేప దార లింగాన్ని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ సంవత్సరం చివరిసారిగా వేపదారు శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయాన్ని చూడడానికి వచ్చిన ప్రజలు చర్చించుకుంటున్నారు.జూరాల ఎగువ ప్రాంతం నుండి వరదలు తగ్గుముఖం పట్టలేదు. శుక్రవారం యూరాల నుండి 38 గేట్ల ద్వారా నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. జూరాల నుండి రెండు లక్షల 19565 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. విద్యుత్ కోసం 20580 నెట్టెంపాడు కోసం 750 బీమా కోసం 1300 ఎడమ కాలువ ద్వారా 320 కుడి కాలువ ద్వారా 437 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. మొత్తం 2,49,000 క్యూసెక్కుల నీరు వస్తుంది. వరద మరో రోజులు కొనసాగితే సంగమేశ్వర దేవాలయం నీటిలో మునుగడమే గాక శ్రీశైలం గేట్లు తెలుసుకునే అవకాశాలు ఉన్నాయి.



1980లో నీట మునిగిన ఆలయం..

శ్రీశైలం డ్యాం నిర్మించిన తర్వాత 1980లో సప్తనదీ సంగమేశ్వరం కృష్ణమ్మ గర్భంలోకి చేరుకుంది. అప్పటి నుంచి 24 సంవత్సరాలపాటు జలాధివాసం ఆయన సంగమేశ్వరం 2000లో బయట పడి భక్తులచే పూజలందుకుంటున్నాడు. అయితే నాలుగు నెలలు మాత్రమే భక్తులకు దర్శనమిస్తూ ఎనిమిది నెలలు జలాధివాసం లోనే ఉంటాడు.18 సంవత్సరాలలో లో మహ శివరాత్రి పర్వదినానికి 12 సార్లు భక్తులకు దర్శనమివ్వడం విశేషం.



కృష్ణమ్మ ఒడిలో సంగమేశ్వర ఆలయం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నది నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీరు భారీగా చేరడంతో ఆలయం దగ్గరకు నీరు చేరుకున్నది. కృష్ణా నదికి చీర సారె సమర్పించి, మంగళ హారతి ఇస్తున్నారు.. గర్భాలయంలోని వేపదారు శివలింగానికి ఆలయ పురోహితులు పూజలు నిర్వహించారు. ప్రవాహం ఇలాగే కొనసాగితే మరో మూడు రోజుల్లో గుడి పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరుతుందని సందర్శకులు భావిస్తున్నారు. అదే జరిగితే మళ్లీ స్వామివారి దర్శనం కోసం ఎనిమిది నెలలు ఆగాల్సిందే. వరద నీటిలో మునిగిన తర్వాత సంగమ తీరం

కృష్ణానది పరవళ్లు తొక్కుతోన్నది.ఇప్పటికే పెద్ద ఎత్తున శ్రీశైలం డ్యాంకు భారీ ఎత్తున వరద నీరు చేరుతున్నది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో 858.30 అడుగుల నీటిమట్టం చేరింది. నాగర్‌కర్నూల్ జిల్లా సమీపంలోని శ్రీశైలం వెనుక జలాలు నిండుకుంటున్నాయి.నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి వరద నీరు రావడంతో ఇప్పటికే రెండు మోటార్ల ద్వారా నీటిని రిజర్వాయర్లకు విడుదల చేశారు.అలాగే నాగర్ కర్నూల్ జిల్లా మల్లేశ్వరం గ్రామపరిధి సమీపాన కృష్ణానదిలో సంగమేశ్వర ఆలయ గర్భాలయంలోని వేపదారు శివలింగానికి కృష్ణమ్మ తాకింది.

ఒక సముద్రాన్ని తలపిస్తుంది.మరో రెండు రోజుల్లో కృష్ణమ్మ ఒడిలోకిసంగమేశ్వరుడు చేరే అవకాశాలున్నాయి. ప్రపంచంలో ఏడు నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠం అయిన శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ చివరికి సముద్రంలో కలుస్తాయి. వరద ప్రభావం ఇలాగే కొనసాగితే మరో మూడు రోజుల్లో ఆలయం పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరుతుందని చెబుతున్నారు సందర్శకులు.



ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం...

కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలంలో తుంగ, భద్ర, కృష్ణ, వేణి, భీమ, మలాపహరిణి, భవనాసి నదులు కలిసే ప్రదేశాన్నే సంగమేశ్వరం అంటున్నారు. ఈ నదుల్లో భవనాసి నది మాత్రమే పురుషుడి పేరున్న నది, మిగిలినవన్నీ స్త్రీ పేర్లున్న నదులే. భవనాసి తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహిస్తే మిగిలిన నదులన్నీ పశ్చిమం నుంచి తూర్పుకు వెళ్తాయి.ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ ప్రవహించి చివరికి సముద్రంలో కలసిపోతాయి.

అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి.ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. జిల్లాలో టి.జి. ఐపాస్ ద్వారా 12 పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా మంజూరు చేయవలసిన అనుమతులు నిర్దేశిత గడువులోగా జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ఇద్దరికీ కార్లు,ముగ్గురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు , ఇద్దరికి రెండు మినీ గూడ్స్ క్యారియర్స్ వాహనాలకు, షెడ్యూల్డ్ తెగల వారికి ఐదుగురికి కార్లు, ఆరుగురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు , ఇద్దరికి మినీ గూడ్స్



క్యారియర్స్ వాహనాలకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ బాబు రావు, గనులు,భూగర్భ శాఖ సహాయ సంచాలకులు సంజయ్, ఎల్.డి.యం. భాస్కర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

మహిళ సహకార సంఘాల సభ్యులు సామాజిక కార్యక్ర మాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్డాకుల,జులై 26 .మహిళలు సంఘాల వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక జీవనో పాదుల కార్యక్రమాల తో పాటు సామాజిక కార్యక్ర మాల్లో చురుగ్గా పాలు పంచుకోవాలని అన్నారు.అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులుగా మహిళా సంఘాల మహిళలను నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. మహిళలు గ్రామం లో పారిశుధ్యపరిశుభ్రత కార్యక్ర మాల్లో పాలుపంచు కోవాలన్నారు. సమావేశం లో డీఆర్‌డీఓ నర్సింహులు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహశీల్దార్ మదన్ మోహన్‌గౌడ్, ఎంపిఓ విజయ్ కుమార్డి.పి.ఎం.లు నాగ మల్లిక,హమీద్, ఏ.పి.ఎం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

సంత బజారు స్థలాన్ని ఎస్పీ పరిశీలన

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో సంత బజారులో గల శ్రీకృష్ణ జ్యువెలర్స్ గురువారం రాత్రి నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు రెండు సెటార్లను ఓపెన్ చేసి దుకాణాలకు చొరబడి 10 కిలోల వెండి. రెండు తులాల బంగారాన్ని దొంగిలించారు. శుక్రవారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీడి జానకి సంఘటన స్థలాన్ని సందర్శించారు. సీసీ కెమెరాలు చూడగా లకు మాస్కు ధరించినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చెబుతున్నారు. జిల్లా డీఎస్పి వెంకటేశ్వర్లు. జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్, బాలా నగర్ ఎస్ఐ తిరుపాల్ క్లూటీం విచారణ జరుపుతున్నారు.గురువారం తెల్లవారు జామున ఒడిత్యాల గ్రామంలో వి శరణమయ్య కిరాణా షాపులో నలుగురు దొంగలు తాళాలు పగలగొట్టారన్నారు.

' విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి '

మహబూబ్ నగర్ : ఎన్సీసీ యూనిట్లు ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ దేశ సేవ ఎలా చేయాలో నేర్చుకుని క్రమశిక్షణతో మెలగాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ,పీజీ అటానమస్ కళాశాల యందు వాణిజ్య శాస్త్ర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో ఉండే వివిధ సదుపాయాలు అనగా ఒక ఎన్సిసి యూనిట్ ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ దేశ సేవ ఎలా చేయాలని అంశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ అమీనా ముం తాజ్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి, లైబ్రేరియన్ ఆంజ నేయులు వాణిజ్య శాస్త్ర విభా గాధిపతి డాక్టర్ నాగలక్ష్మి వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

రాజాపూర్ : మండల పరిధి లోని మల్లేపల్లి, గ్రామాల్లో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త భరత్ భూషణ్ గారు ప్రత్తి, కంది మరియు జొన్న పంటలను పరిశీలించారు. అనంతరం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతిని గమనించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతులు గోపాల్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

మహమ్మదాబాద్ : రోడ్డు వేసి పుణ్యం కట్టుకోండి అంటూ అదనం కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కు గ్రామస్తులు మొరపెట్టు కున్నారు. శుక్రవారం రాగర్ పల్లి, బండ మీదిపల్లి, మఠంల పల్లి గ్రామాలల్లో పాఠశాలలను పరిశీలిం చేందుకు వచ్చిన అదనపు కలెక్టర్ రోడ్డు బురద మాయమైన వెళ్లడానికి కారుకు వీలు కాక పోవడంతో మధ్యలోనే వెను తిరిగారు. గ్రామస్తులు అదన కలెక్టర్ ను కలిసి మా గ్రామాలకు రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ సమ స్యలతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని మా సమస్యలు తీర్చి పుణ్యం కట్టు కోండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్కి చెరువు తండా, బొట్లగడ్డ తాండ,బోరింగ్ తండా మూతపడ్డ పాఠశాలలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో దేవన్న, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మనీషా, పంచాయతీ రాజ్ ఏఈ ముతిన్, ఏపీవో హరి చంద్రుడు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

- ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రాములు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేశారని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రాములు అన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఏ రాములు, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3శాతం ఇది గత బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి



21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారన్నారు. ఈ నిధులతో ప్రస్తుతం విద్య అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసే లేకుండా పోయ్యిందన్నారు.ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులమన్నారు.దాని గురించి చర్చేలేదు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఎఐ ప్రశ్నిస్తుందన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలనలోయూనివర్శిటీలు దెబ్బ తిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు.ఉస్మానియా కు 1000కోట్లు, మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం,ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం ఉందన్నారు.తమ మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదన్నారు. గత ప్రభుత్వం లాగా కాకుండా 15శాతం పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులునందు,ఈశ్వర్,,సాయి,కావ్య,మనీషా మానస తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లపై కలెక్టర్,ఎమ్మెల్యేలు పరిశీలన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 28న కల్వకుర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ వంశీకృష్ణలతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన సభాస్థలిని, కుట్ర గేటు వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ఎవరికి విధులు



వారు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సభా ప్రాంగణం వద్దకు జనం వచ్చేందుకు వీలుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ స్టేజీ వద్దకు వచ్చే మార్గాన్ని వారు పరిశీలించారు.కొట్ర గేట్ జంక్షన్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో హైదరాబాద్, శ్రీశైలం రహదారి జంక్షన్లో సుంద రీకరణ పనులతో పాటు వివిధ రకాల మొక్కలను ఏర్పాటు చేయాలని హెచ్ఎండిఏ అధికారులను ఆదేశించారు.విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి తో పాటు ప్రము ఖులు వివిధ రకాల మొక్కలు నాటేలా ఏర్పా టు చేయాలన్నారు. ఇలాంటి సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనలు ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంకట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, డీఎస్పీ వెంకటేశ్వర్లు, హెచ్ఎండిఏ సుందరీకరణ మేనేజర్ రాణి రుద్రమ, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com

బుద్దారంలో యూనియన్ బ్యాంకుకు గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



గోపాల్పేట మండలం బుద్దారం గ్రామంలో యూనియన్ బ్యాంకును ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు వనపర్తి ఎమ్మెల్యే చూడి మేఘారెడ్డికి కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ తో మాట్లాడారు, అందుకుగాను బ్యాంకు అధికారులు గ్రామాన్ని సందర్శించి బ్యాంకు ఏర్పాటుకు కావాల్సిన స్థల పరిశీలన చేపట్టారు. ఈ బ్యాంకు ఏర్పాటు ద్వారా చుట్టూ ఉన్న ఎనిమిది నుంచి పది గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అధికారులకు వివరించారు. అందుకుగాను అధికారులు ఈ గ్రామంలో బ్యాంకు ఏర్పాటుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని త్వరలోనే ఏర్పాటుకు సంబంధించిన చర్యలు చేపడతామని వారు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు బ్యాంకు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అచ్యుత రామారావు ,బ్యాంకు అధికారులు ,గ్రామ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పీపీలకు ఎస్పీ అభినందనలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఇటీవల కోర్టు కేసులకు సంబంధించి ప్రభుత్వం నియమించిన పిపీలను జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ అభినందించారు. శుక్రవారం సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి నూతన ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పూల మొక్క అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియ ర్ సివిల్ జడ్జి కోర్టు పిపిలను ఆయన పరిచయం చేశారు. అడిషనల్ సీనియర్ సివిల్ కోర్టు ప్రాసిక్యూటర్ గా బాలయ్య యాదవ్, రవీందర్ .అసిస్టెంట్ సెషన్స్ కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్లు పిపీలు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అండగా ఉండి వారి తరఫున వాదనలు వినిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా కోర్టులలో పిపిలు, కేసుల సత్వర పరిష్కారం న్యాయ సహాయం అందించడంలో ముందుంటారని ఆయన హామీ ఇచ్చారు.

29న జిల్లా విస్తృత స్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

జూలై 29వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని,ఈ సమావేశానికి జిల్లాలోని పార్టీ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి ఎం డి జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర కేంద్రం నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతారని తెలిపారు. ఈ ముఖ్యమైన సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన బడ్జెట్ పై చర్చ కొనసాగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ ఆయా రంగాలకు నిధుల్లో కోత విధించిందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు కావలసిన నిధులను కేటాయించినప్పటికీ వాటిని ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రుణమాఫీ విషయంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ లక్ష లోపు మాత్రమే పూర్తి చేశారని తెలిపారు. రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసేందుకు ఆగస్టు లోపు గడువు పెట్టడం మంచిది కాదన్నారు. రుణమాఫీని అమలుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 567 జీవోను తీసుకొచ్చిందన్నారు.ఈ జీవోలో రేషన్ కార్డును ఆధారంగా రుణమాఫీ అవుతుందని స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. రేషన్ కార్డును తప్పనిసరి చేయడం సరికాదని విమర్శలు వెల్లువెత్తడంతో ఆ మరుసటి రోజే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు అవసరం లేదని ప్రకటించారన్నారు. కానీ జీవోను ఇప్పటికీ సవరించకపోవడంతో బ్యాంకర్లు దానిని ప్రామాణికంగా తీసుకుంటారని పేర్కొన్నారు. అలాగే పాత రుణాలు మాఫీ కావడానికి, కొత్త రుణాలు ఇవ్వడానికి జీవో, ధరణి పోర్టల్ అడ్డంకిగా మారాయన్నారు . జీవోను సవరణ చేయకపోతే సమస్యలు ఇలాగే ఉంటాయని గుర్తించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా జీవో సవరణతో పాటు ధరణి లో సమస్యలను పరిష్కరించాలన్నారు. కౌలు రైతుల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తుందన్నారు. కౌలు రైతులకు రుణాల మాఫీ, కొత్త రుణాల పంపిణీ విషయంలోనూ స్పష్టత ఇవ్వాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మామిడి, పత్తి, వరి ఇతర పంటలకు రుణాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించే ఈ సమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా, మండల, ప్రాక్షన్ కమిటీ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి

నవతెలంగాణ - పెబ్బేరు

మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి అని కొత్తకోట సీఐ రాంబాబు అన్నారు. శుక్రవారం అవును మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పిజెపి క్యాంప్ నందు గల పోలీస్ స్టేషన్ స్థలంలో 100 మొక్కలను నాటించడము జరిగింది అన్నారు. మొక్కలు విరివిగా నాటితే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ఆరోగ్యమైన వాతావరణాన్ని గడపవచ్చు అన్నారు. ప్రస్తుతం నాటే మొక్కలు భవిష్యత్తరాలకు ఉపయోగపడతాయన్నారు. ఇ కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, పెబ్బేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ఆటో, జీప్ అసోసియేషన్ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది.

ఆత్మకూరులో డ్రైడే కార్యక్రమం

ఆత్మకూరు :మున్సిపాలిటీలు శుక్రవారం శ్రీయుత గౌరవనీయులైన వనపర్తి జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం శుక్రవారం 8వ వార్డు నందు డ్రై డే కార్యక్రమం,పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భ ంగా వార్డులలో కాలువలు శుభ్రం చేయడం ,నీటి నిలువ లేకుండా చేయడం బ్లీచింగ్ పౌడర్ చల్లడం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ నాగరాజు, జిల్లా అధికారి జి సాయినాథ్ రెడ్డి, డాక్టర్ వంశీ, వార్డు అధికారులు ,మెప్మా ఆర్పీలు, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వనపర్తి ఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా కోర్టు నందు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ ఈ సందర్భంగా వారు జిల్లా స్థితిగతులపై న్యాయస్థానం నందు పెండింగ్లో ఉన్న కేసులపై చర్చించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్, డి.ఎస్.పి. జె వెంకటేశ్వరరావు, సిఐ నాగభూషణరావు టౌన్ ఎస్సై జయన్న ,రూరల్ ఎస్సై 2బాలయ్య ,కోర్టు లైసెన్స్ అధికారి సత్యం ,చిన్నారెడ్డి ఉన్నారు

అనారోగ్య బాదితుడి పరామర్శ

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొబైల్ కాజా గారి నాన్న, మాజీ సర్పంచ్ బడే హుస్సేన్ మియా గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కె ప్రశాంత్ కుమార్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, గంగాధర్ గౌడ్, నిరంజన్, మహేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

నవతెలంగాణ - పెబ్బేరు

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని అధికారికంగా 10వ వార్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల ప్రబలే సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,10 వ వార్డ్ కౌన్సిలర్ పద్మ వేణు యాదవ్, జూ"అసిస్టెంట్ మహమ్మద్ బురాన్,ఎన్విర్మెంట్ ఇంజనీర్ యోగేష్ బాబు, వైద్య ఆరోగ్య సిబ్బంది,వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ఆడిట్ నిర్వహణ

నవతెలంగాణ -ఆత్మకూరు

పట్టణంలోనే మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఆత్మకూర్ అమరచింత రెండు మండలా లకు సంబంధించి 56 పాఠశాలలకు సంబంధించిన ఆడిట్ నిర్వహణ కొనసాగింది ఇట్టి కార్యక మంలో వివిధ పాఠశా లల గత విద్యా సంవత్సరంలో ఖర్చుపెట్టిన నిధులపై ఆడిట్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల అభివృద్ధి అది. కారి భాస్కర్ సింగ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆడిటర్లు అజిత్,అక్బర్ మరియు మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఏఎస్ఐ రాములుకు మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-వనపర్తి

ఖిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఏ ఎస్ ఐ రాములును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. గత కొంతకాలంగా పక్షవాతంతో రాములు బాధపడుతూ హైదరాబాదులోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి యోగ క్షేమాలను తెలుసుకున్నారు.రాములు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

దోమల నివారణ పై అవగాహన కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ - వనపర్తి

గ్రామాల్లో పరిశుభ్రత, దోమల నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రెవల్లి, గోపాల పేట మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాతతండా,తల్పనూర్,నాగపూర్,బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమా లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు నీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని దోమల నివారణ కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో బయట పడిఉన్న కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మూతలు పడేయడం వల్ల వాటిలో నిలిచే కొద్దిపాటి వర్షం నీళ్ల లో డెంగ్యూ దోమ లు గుడ్లు పెట్టి వాటి సంతానం వ్యాప్తి చెందిస్తాయన్నారు. అందువల్ల వాటిని లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాలువలు శుభ్రం చేసి సంబంధిత రిజిస్టర్లో నమోదు చేయాలని అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ లో రిజిస్టర్లను తనిఖీ చేశారు.అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలంలోని జడ్పి హైస్కూల్లో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

ఘనంగా అదనపు కలెక్టర్ జన్మదిన వేడుకలు



జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ 30వ జన్మదిన వేడుకలను కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు అదనపు కలెక్టర్ కు మొక్కలు, పూల బొకే అందించి శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, ఏ. ఒ, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపిన వారిలో అన్నారు.

మళ్లీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

సెలవు అనంతరం శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కలెక్టర్ గా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మళ్లీ బాధ్యతలు చేపట్టారు. జులై, 4 నుండి సెలవు పై వెళ్ళగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సి.టి.సి పై సంతకాలు చేసి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

నూతన విధానాలతో అంగన్వాడీ వ్యవస్థకు నష్టం

- సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

అంగన్వాడీ వ్యవస్థలో ఐసిడిఎస్కు అనుసంధానంగా నూతన విద్య విధానాలను తీసుకురావడం ఆ వ్యవస్థకు నష్టం కలిగిస్తాయని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ఆంజనేయులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జి. శారద అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాలు తేవాలని ఆలోచిస్తున్నట్లు జూలై 19న జరిగిన అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు పత్రికల్లో వచ్చింది. మూడో తరగతి వరకు ఐసిడిఎస్ లో విద్యను ప్రాథమిక విద్యను గడపాలని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ఒక టీచర్ ను కేటాయిస్తామని ప్రకటించినట్లు పత్రికల్లో వచ్చింది. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఐసిడిఎస్ వ్యవస్థకు, విద్యా వ్యవస్థకు నష్టదాయకమని అన్నారు. 1975లో ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ గా ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు ఐసిడిఎస్ పసిపిల్లలకు, బాలింతలకు మాత శిశు మరణాలను తగ్గించిందని పోషకాహారం అందించారని అనేక నివేదికలు అభినందించాయి. సుప్రీంకోర్టు ప్రతి 1000 మందికి ఒక అంగన్వాడి కేంద్రాన్ని పెట్టాలని ప్రకటించింది. కాగ్ నివేదిక మిగతా యూనిసెఫ్ నివేదికలు ఐసిడిఎస్ సేవలు బాగున్నాయని ప్రకటించాయి .అలాంటి ఐసిడిఎస్ లో ప్రాథమిక ను విలీనం చేయాలనే ఆలోచన జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా కనిపిస్తుంది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ,విద్యార్థి సంఘాలు ,ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు నిర్వహించాయి. ఇలాంటి అంశంలో విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, అంగన్వాడీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి మార్పులు చేర్పుల గురించి ఆలోచించాలి. అంతేగాని ఎలాంటి సమాచారం లేకుండా సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే వ్యవస్థకే నష్టం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా 2013లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం 45 ప్రకారం అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను ఇతర స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తిస్తామని, కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మిక చట్టాలు పిఎఫ్ ,ఈఎస్ఐ తదితర అన్ని చట్టాలు అమలు చేస్తామని తీర్మానించారు. ఐసిడిఎస్ కు సంస్థా గతం చేయాలని నిర్ణయించారు. అలాంటి కీలకమైన నిర్ణయాల గురించి అంగన్వాడి సంఘంతో, కార్మిక సంఘాలతో ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపి సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి .తప్ప ఏకపక్షంగా వ్యవహరించ రాదని అన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 2013లో 45వ సమావేశంలో అంగన్వాడీలను ఇతర స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ఐసీడీఎస్ ను సంస్థాగతం చేయాలని కార్మిక చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పిస్తామని తీర్మానించారు. వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అర్. ఎస్ . రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి. కవిత, జిల్లా నాయకులు రమాదేవి, సుమతి ,భాగ్యలక్ష్మి విజయ, జి .జ్యోతి ,సంధ్యారాణి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు .

అక్రమంగా కె ఎల్ ఐ డి1 కాలువ పూడిన వ్యక్తులపై చర్యలు



నవతెలంగాణ - పానగల్

కి ఎల్ ఐ డి1 కాలువను పూడిసివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని, కాల్వను పునరుద్ధరణ చేస్తారని నీటిపారుదల శాఖ డి రామా దేవి అన్నారు. గత పది రోజుల కిందట కే ఎల్ ఐ కాలువను పూడిసి వేసిన సంఘటనపై గ్రామ రైతుల నుండి వచ్చిన ఫిర్యాదు వరకు శుక్రవారం రోజు తెల్ల రాళ్లపల్లి తండాలో సందర్శించారు. అక్రమ గురి అయిన కాలువను పరిశీలించారు. కారకునైన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని డి రామా దేవి రైతులు హామీ ఇచ్చారు ఇచ్చారు.పానగల్ మండల తెల్ల రాళ్లపల్లి తాండ లో కె ఎల్ ఐ 1 కాలువ చివరి ఐకట్టు కాలువను కొంత మంది వ్యక్తులు భూమి పరిహారం తీసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కెఎల్ఐ డి1 చివరి ఐకట్టు కాల్వను 2011లో అప్పుడే ప్రభుత్వం నిర్మాణం చేశారన్నారు. గత 13 సంవత్సరాల నుండి ప్రభుత్వం నిర్మించిన కే ఎల్ ఐ డి1 కాలువ ద్వారా ఐకెట్టుదారులకు నీటి సరఫరా చేయడంతో రైతులు సాగు చేసుకునేవారు జూలై 9వ తేదీన పరిహారం పొందిన తెల్ల రాళ్లపల్లి గ్రామానికి చెందిన రాములు ఏర్పాటుచేసిన కే ఎల్ ఐ కాల్వను సుమారు 200 మీటర్ కాలువ పూడిసేశారు. పంట సాగు చేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉండడంతో తెల్లరాళ్లపల్లి తండా గ్రామ రైతులు 11వ తేదీన నీటిపారుదల శాఖ జిల్లా అధికారులకు పూడిసి వేసిన సంఘటనపై రైతులు ఫిర్యాదులు చేశారు. శుక్రవారం రోజు జరిగిన సంఘటనపై నీటి పరదళ శాఖ డి రమాదేవి, సంబంధించిన అధికారులు విచారణకు వచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలువను పూడ్చివేసిన సంఘటనపై విచారించారు. పూడిసివేసిన బాధితులపై చర్యలు తీసుకొని కాలువను పునరుద్ధన చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంబంధించిన అధికారులు వెంకటయ్య, గిరి , రైతులు పాల్గొన్నారు

గ్రామాల్లోపరిశుద్యం, నర్సరీ, అంశాలపై దృష్టి పెట్టాలి

పానగల్ : గ్రామాల్లో పరిశుద్ధం పరిశుద్ధత నర్సరీ, ప్రకృతి వనంలో అంశాలపై దృష్టి పెట్టాలని డిఆర్డిఏ పిడి, పాన్గలు ప్రత్యేక అధికారి ఉమాదేవి అన్నారు, పాన్గల్ మండల కేంద్రంలో ఉపాధి సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఉపాధి సిబ్బంది గ్రామ కార్యదర్శులు నర్సరీ పై దృష్టి పెట్టి దాంతోపాటు గ్రామాల్లో పరిశుద్ధ పరిశుద్ధ విశాలపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ విషయంలో ఉపాధి సిబ్బంది గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పుమని వారు విస్తరించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో కురుమయ్య ఎంపీ ఓ రఘు రాములు తదితరులు పాల్గొన్నారు

మహిళా శక్తి పై అంశంపై సమావేశం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి మహిళా మహిళా సంఘాలు బలోపేతం చేయాలని డి ఆర్ డి ఏ పిడి ఉమాదేవి అన్నారు.పాన్గల్ మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం రోజు ఐకెపి ఈవోలు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిపిడి ప్రత్యే క అధికారి ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో మహి ళా సంఘాల దృష్టి సాధించాలన్నారు. మహిళా శక్తి పై దృష్టి పెట్టాలని వారు సూచించారు. కార్యక్రమం ఏపీఎం శుక్రు నాయక్ చైతన్య వివిధ గ్రామాల్లో సీసీలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆరు నెలలు సిసీ ఇవ్వాలి

పాన్గల్ : మండలం చిక్కేపల్లి గ్రామానికి చెందిన ఐకెపి ఏవో బాధితురాలు శుక్రవారం పాన్గల్ మండల కేంద్రంలో సమైక్య సమావేశానికి హాజరైన డిఆర్డి పీడికి తమ ఎదుర్కొంటున్న సమస్యలను వినతి రూపంలో చంటి పిల్లలతో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి ఈవోలు గా గత 20 సంవత్సరాల నుండి గ్రామాల్లో పనిచేయడం జరిగిందన్నారు. ఆరు నెలల కిందట ఆరోగ్యం బాగాలేకపోవడంతో మెడికల్ లు పెట్టడం జరిగిందన్నారు. మమ్ములను తొలగించి ఆరు నెలలు రావల సిన ఇవ్వడం రాలేదని, జిల్లా పిడి ఉమాదేవి గారికి వినతి అందజేశారు. పిడి గారు స్పందించి వారం రోజులు రావలసిన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

- మహిళా సంఘాలకు ఉపాధి కోసం నిధులు కేటాయించాలి
- మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిట్టెమ్మ

నవ తెలంగాణ - పానగల్

ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని మహిళా సంఘాలకు ప్రత్యేకంగా ఉపాధి కోసం నిధులు మంజూరు చేయాలని 25 పైసల వడ్డీ లేని రుణం చెల్లించాలని మహిళా సమైక్య బిల్డింగ్ మంజూరు చేయాలని మహిళా సమైక్య తెల్ల రాళ్లపల్లి తండా గ్రామ సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళ సమైక్య ఆధ్వ ర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన 15 సంఘాల అధ్యక్షులు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టిమ్మ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం గత 20 సంవత్సరాల నుండి మహిళ లకు ఇలాంటి రుణాలు సౌకర్యం ఇవ్వడం లేదన్నారు.25 పైసలు ఇవ్వడం లేదు కాబట్టి మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ గ్రామంలో తమ మీటింగ్ సమావేశం నిర్వహించడానికి సొంతం బిల్డింగ్ లేదు మహిళా సమితి బిల్డింగ్ మంజూరు చేయాలని తోపాటు పెంట్లవెల్లి ఆంధ్ర బ్యాంక్ నుండి మా గ్రామాన్ని కేతేపల్లి హెచ్ బి ఐ మార్చాలని వారు కోరారు. సంబంధించిన చర్చించిన అంశాన్ని తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేయడం జరిగింది చర్చించిన అంశాన్ని నివేదిక ద్వారా జిల్లా స్థాయి అధికారులు దృష్టికి చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మ గ్రామ మహిళా సంఘం గ్రామ కార్యదర్శి శాంతమ్మ కోషధికారి సాలమ్మ మహిళా సంఘం గ్రామ సంఘం అధ్యక్షులు అనిత, పద్మ నీ జీ తదితరులు పాల్గొన్నారు



గోరింటాకు సంబరాలలో మహిళలు

పెబ్బేరు :ఆషాడ మాసం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్య వైశ్య మహిళలు గోరింటాకు పండగను ఘనంగా జరుపుకొన్నారు. అదేవిధంగా ఆలయ అర్చకులు అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించారు.మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఒకరికొకరు చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు కవిత, రాధికా, నిర్మల, భార్గవి, గీత, సుమలత, లత, శ్రీలత, రమాదేవి, లక్ష్మి, సంధ్య భాగ్యలక్ష్మి అరుంధతి, అనిత, పాల్గొన్నారు

రోడ్డుపైకి ముసలి..



ఆత్మకూరు: మండల పరిధిలోని మూలమల్ల గ్రామానికి వెళ్లే ప్రజలకు గ్రామ ప్రజల విన్నపం: వర్షాకాలం నేపథ్యంలో కృష్ణానది ఒడ్డున,మూలమల్ల చిన్నకత్వ చెరువు కట్ట దగ్గర ఉన్న ముసలి గురువారం రాత్రి సమయంలో బయటికి రావడం జరిగింది. కావున ప్రజలు అందరూ జాగ్రత్తగా రాత్రి సమయంలో చూసుకొని వెళ్లాలని , అధికారులకు ఇదివరకే సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదు. కనుక శుక్రవారం స్వయంగా డీఎఫ్ఓ ఆఫీసు దగ్గరకి వెళ్లి సమస్యను వివరించి సమస్యకు త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.. అదేవిధంగా గౌరవ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారికి మూలమల్ల గ్రామ తరపున మా యొక్క మనవి దయచేసి ఈ విషయాన్ని మీరు అజాగ్రత్తగా వహించకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వీలైనంత త్వరగా ముసళ్ళను పట్టుకు వెళ్లాలని మూలమల్ల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జూలై 27, 2024 | www.navatelangana.com

పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవ తెలంగాణ - కందనూలు



వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో పరిశుభ్రత అస్తవ్యస్తంగా మారిందని ప్రభుత్వం వెంటనే పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) బృందం బొందలపల్లి గ్రామంలో ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ లు లేక గ్రామాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఎవరు కూడా గ్రామాల కి వెళ్లడం లేదన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాలలో అంటూ వ్యాధులు విస్తరిస్తున్నాయన్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ లాంటిది కూడా రోడ్లపై చల్లడం లేదని అన్నారు గ్రామంలో విద్యుత్తు మంచినీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక పాత ఇండ్లు ఉన్నాయని అవి ఎప్పుడు కూలిపోయే పరిస్థితి ఉందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారిని గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్ ,గ్రామ మాజీ ఉపసర్పంచ్ మధు ,సీపీఐ(ఎం) నాయకులు సుభాష్, సురేష్ ,నరేష్ ,జీవన్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్యాలయంలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-తెలకపల్లి



మండల కేంద్రంలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ గ్రామీణఉపాధి హామీ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి ంది. సంభవించి ఉపాధి హామీ కి సంబంధించిన విలువైన ఫైల్స్, ఎంబిలు, మస్టర్లు, తీర్మానాలు సంబంధిత పత్రాలు మరియు ఫర్నిచర్ దగ్ధమ్మై నట్లు శుక్రవారం ఉదయం కార్యాలయాన్ని శుభ్రపరచడానికి వెళ్లిన అటెండర్ కొమ్ము మల్లేష్ గమనించారు.వెంటనే సంబంధిత మండల అధికారులకు తెలపడంతో వెంటనే ఎంపీడీవో కృష్ణయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎంపీడీవో కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

హాస్టల్ డ్రైనేజ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



కోడేరు : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ హాస్టల్ కు సొంత భవనం లేక విద్యార్థులకు ఇరుకు గదుల్లో విద్య బోధన చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అదే క్రమంలో స్కూల్ ఆవరణలో ఉన్న టాయిలెట్స్ వాష్రుమ్స్ సరిగా లేకపోవడం వలన వాటిని పున నిర్మాణం కొరకై కూల్చివేసి పనులు ప్రారంభించడం జరిగింది. అయితే ఆ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకి అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోడూరు మండల తహసిల్దార్ విజయకుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వి.రాజేష్ ఎన్.శ్రీకాంత్ బి.రాజేష్ పాల్గొన్నారు.

రేకులపల్లి గ్రామపంచాయతీ తక్షణమే కార్యదర్శిని నియమించాలి : సీపీఐ(ఎం)

కోడేరు : మండల పరిధిలోని రేకులపల్లి గిరిజన గ్రామ పంచాయతీకి తక్షణమే పంచాయతీ కార్యదర్శిని నియమించి సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ కొడేరు మండల కార్యదర్శి పి.నరసింహ డిమాండు చేశారు.మండలం లోని గ్రామాల సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం సీపీఐ(ఎం) బృందం రేకులపల్లీ కి వెళ్ళగా అక్కడ పలు సమస్యలు గ్రామస్తులు తెలిపారు.గ్రామానికి కార్యదర్శి లేకపోవడం వల్ల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని లంబాడా గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. నడిరోడ్డు పై విద్యుత్ స్తంభం పెట్టి సీసీ రోడ్డు వేశారని ఇది అటు అధికారులకు ఇటు సీసీ రోడ్డు వేసిన వారికి కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు యండి.మాలిక్, శివశంకర వరప్రసాద్, రేకులపల్లి నాను, భాష, వసురం తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌గా ప్రభాకర్

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ గా సి ప్రభాకర్ శుక్రవారం నాడు బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసినటువంటి హిమబిందు బదిలీపై వెళ్లడంతో ఈయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించి తమ వంతు బాధ్యతలను నెరవేరుస్తానని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తమ విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి..

నవతెలంగాణ వెల్దండ

ప్రభుత్వము స్పందించి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో మోడల్ కళాశాలచే తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్లు స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అర్జున్,నితిన్,పవన్,అనిల్,మల్లేష్,శుక్లాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ దివాస్

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలోని న్యూమూన్ స్కూల్లో కార్గిల్ దివాస్ పురస్కరించుకొని విద్యార్థులు సైనికుల వేషధారణలో జాతీయ పతాకాలతో 100 అడుగుల జాతీయ జెండాని ప్రదర్శించి అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పరి బాలరాజు,న్యూమూన్ స్కూల్ కరస్పాండెంట్ నజీమా అజిమొద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు లాభం చేకూర్చే విధంగా రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరాలపల్లి మనోహర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ఉందని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనంగా నిలుస్తూ పెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం హర్షించ దగ్గ విషయ మని అన్నారు. ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉందన్నారు. వ్యవసాయ, విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తారని రుణమాఫీ ఆగస్టు 15 లోపు 2లక్షల మాఫీ పూర్తీ అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కు, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

సైబర్ నేరాల పైన అవగాహన

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో శుక్రవారం నాడు ఎస్సై రామన్ గౌడ్ పర్యటించారు. ఇందులో భాగంగా ఎస్ఐ రామన్ గౌడ్ గ్రామస్తులకు సైబర్ నేరాల పైన అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు గాని బ్యాంకు ఖాతా వివరాలుగాని అడిగినచో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అటువంటి వారికి వ్యక్తిగత వివరాలను అందించకూడదని అయన అన్నారు. అలాగే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులు అందరూ సహకరించి చందాలు వేసుకొని కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో కెమెరాలను ఏర్పాటు చేశామని ఈ కెమెరాలకు మా వంతు సహకారం కూడా అందిస్తామని ఎస్సై రామన్ గౌడ్ తెలియజేశారు. అలాగే మంచాలకట్ట గ్రామం కృష్ణ పరివాహక ప్రాంతం కాబట్టి మత్స్యకారులు ఎవరు నదిలోకి వెళ్లకూడదని కృష్ణ నది వరద ఆగిన తర్వాత నదిలోకి వెళ్లాలని ఆయన మత్సకారులకు సూచించారు. అలాగే నదిలో మోసాళ్ళు ఉంటాయని గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి కానిస్టేబుల్ మహేష్, వెంకటేశు, అరవిందు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తులు చేసుకోండి : ఏవో

నవతెలంగాణ - బల్మూరు



రైతు బీమా కు అర్హులైన వారందరూ సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక రైతు వేదిక భవనంలో రైతులతో సమావేశం నిర్వహించి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. రైతు బీమా 2024 అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రైతు బీమా చేసుకో వాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బల్మూర్ మండలంలో మొత్తం 17136 మంది రైతులు ఉన్నారని, రైతు బీమా చేసుకోవాల్సిన వారు 2601 మంది ఉన్నారని తెలిపారు. వారిలో కొత్తగా భూమి పాస్ బుక్ వచ్చిన వారు 849 మంది రైతులు ఉన్నారని 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు రైతు విధిగా ఫారంతో పాటు రైతు ఆధార్, భూమి పాస్ బుక్ నామిని ఆధార్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుబంధు కు రైతులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి ఆగస్టు 8 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ఉన్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన..

- కొత్త జంక్షన్ లో సుందరీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలి..
- కలెక్టర్ బాదావత్ సంతోష్.

నవ తెలంగాణ- వెల్దండ

ఈనెల 28న కల్వకుర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి , డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం పరిశీలించారు. కొత్త గేటు వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ఎవరికి విధులు వారు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సభా ప్రాంగణం వద్దకు



జనం వచ్చేందుకు వీలుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ స్టేజీ వద్దకు వచ్చే మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కొత్త గేట్ జంక్షన్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో హైదరాబాద్, శ్రీశైలం రహదారి జంక్షన్ లో సుందరీకరణ పనులతో పాటు వివిధ రకాల మొక్కలను ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ అధికా రులను ఆదేశించారు.విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి తో పాటు ప్రముఖులు వివిధ రకాల మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలన్నారు. ఇలాంటి సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనలు ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంకట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, డీఎస్పీ వెంకటేశ్వర్లు, హెచ్ఎండిఏ సుందరీకరణ , మేనేజర్ రాణి రుద్రమ, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

30న చలో హైదరాబాద్‌ను జయప్రదంచేయండి

నవతెలంగాణ- బిజినేపల్లి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రధాన డిమాండుతో జులై 30న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మండల గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల జనరల్ బాడీ సమావేశం వెలుగొండ రాములు అధ్యక్షతన నిర్వహించారు. .ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వకపోవడంలో విఫలమైందన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను వెంటనే రిలీజ్ చేయాలని , కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అందరినీ పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ నెల 30 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు శ్రీశైలం జస్వంత్ రవి సుభాష్ రాము వీరస్వామి గొర్లస్వామి చెన్నమ్మ లక్ష్మమ్మ మంగమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో14 మందితో ట్రాఫిక్ పోలీస్ విభాగం ఏర్పాటు

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడి

నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ వెనక భాగంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభాగంను శుక్రవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు. ఉమ్మడి మహబూబ్నగర్ నుండి నాగర్ కర్నూల్ కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత, ఈ జిల్లాలో 22 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు ఉన్నా ఒక్క ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లేకపోవడం ఇబ్బందిగా అనిపించేది. చాలాసార్లు పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళితే కొంత సమయం పడుతుందని సూచించారు. ప్రస్తుతానికి పాత పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఒక క్వార్టర్ ను ఏర్పాటు చేసికొని విధులు నిర్వహించుకోనున్నారని చెప్పారు. ఈరోజు నుండి జిల్లాలో ట్రాఫిక్ పోలీసులతో ట్రాఫిక్ రూల్స్ ను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. గతంలో ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే జరిమానా విధించి వదిలేయడం జరిగేదని చెప్పారు. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వము కొత్త చట్టాలను, కఠినమైన శిక్షలను అమలులోకి తెచ్చి, శిక్షలు విధిస్తున్న సంగతి తెలిసిందేనని చెప్పారు.జిల్లాలోని ప్రతివాహనదారుడు కచ్చితంగా తమ వెహికల్ యొక్క ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని, లేనిచో జరిమానాలు జైలుశిక్షలు తప్పవు అని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్స్ లేకుండా వెహికల్ నడుపుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తే కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లు వెహికల్ నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు ఈ విషయమును గుర్తించుకొని తమ పిల్లలకు చెప్పాలని చెప్పారు. నేటినుండి డ్రంక్ అండ్ డ్రైవ్, వితౌట్ నెంబర్ ప్లేట్ తోటి బండిని నడిపిన, మైనర్ డ్రైవింగ్ చేసిన వారి బండిని సీజ్ చేయడమే గాక వాళ్లను జైలుకు పంపిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి బి శ్రీనివాస్, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఏఆర్ డి.ఎస్.పి చారి, నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐలు కళ్యాణ్, గౌస్ పాషా ఇతర పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

చౌదర్పల్లి విజయ డైరీ అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి విజయ డైరీ నూతన అధ్యక్షునిగా లోడిగే శ్రీశైలం యాదవ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కళ్ళు విజేందర్రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏనుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు వెంకటయ్య పర్వతాలు ,తిరుపతయ్య, బలరాం , సాయిలు, మహేష్ , మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ కందనూలు

రాష్ట్ర న్యాయ సేవా సమితి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ పట్టణంలోని సబ్ జైలును జి సబితా సెక్యూరిటీ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ సర్వీస్ అథారిటీ వారు సందర్శించారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలు వంటగది నిత్యావసర సరుకులు వారు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీల యొక్క బాత్రూమ్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.సబ్ జైల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జైల్ సూపర్నెంట్ నాగరాజు ను ఆదేశించారు. సంస్థ సిబ్బంది దేవకి రాజు బాలరాజు తదితరులు పాల్గొన్నారు

సిజనల్ వ్యాధులు డెంగ్యూ పై అవగాహన

నవతెలంగాణ-ఉప్పునుంతల

వర్షాకాలంలో మురుగునీరు, నీటి గుంటల నిల్వల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బిపాషా శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు.శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఉప్పునుంతల మండల పరిధిలోని జప్తి సదగోడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద గ్రామ ప్రజలకు చుట్టుపక్కల పరిశుభ్రత పాటించి దోమల ఉత్పత్తి జరగకుండా నివారించే విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండాలంటే తాజా కూరగాయలు పెరటి తోటల ఉపయోగాలు తదితర విషయాలపై ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

2024లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ హై స్కూల్ ప్రాథమిక స్థాయి లో గణితము, పరిసరాల విజ్ఞానము, తెలుగు , ఇంగ్లీషు విషయాలలో మరియు గవర్న మెంట్ హై స్కూల్ లో సెకండరీ స్థాయిలోని అన్ని సబ్జెక్టు లోని రిసోర్స్ పర్సన్ లకు నిర్వహింప బడుతున్నది. ఎన్ఏఎస -2024 సంసిద్ధతా ప్రణాళిక తయారీ మరియు అభ్యాసనా ఫలితాల సాధనకై మెలకువలు అనే అంశాలపై చర్చరించారు. జిల్లాలోని అన్ని మండ లాల నుండి హాజరైన రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా ఏఎంఓ షర్ఫొద్దీన్ ఈ సందర్భంగా తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో పిఎస్ స్కూల్ లో శుక్రవారం మాజీ సర్పంచ్ సాయిని వరలక్ష్మి మాజీ ఎంపిటిసి సాయిని శ్రీనివాసు లు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు . ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇట్టి విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని వారు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రోత్సాకరంగా ఉండేందుకే నోటు పుస్తకాలను ఉచితంగా ప్రతి సంవత్సరం అందజేసినట్లు గానే ఈ సంవత్సరం కూడా అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ శివ శంకర్ మరియు స్కూల్ టీచర్స్ అశోక్ వేణుగోపాల్ మరియు హై స్కూల్ చైర్మన్ కుల్లె లాలు, ఎం అనిల్ గౌడ్, వడ్డే తిరుపతయ్య, పబ్బ యుగంధర్ గౌడ్ పాల్గొన్నారు.

వికలాంగుల హక్కులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని సస్పెండ్ చేయాలి.

-వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారపు నాగరాజు



పెద్దకొత్తపల్లి : ఇటీవల వికలాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ట్విట్ చేసినందుకు ఐఏఎస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వికలాంగుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారపు నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సతీష్ కు వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క స్పందించినందుకు ఆమెకు వికలాంగుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. స్మిత సబర్వాల్ ను 2016 వికలాంగుల చట్టం ప్రకారంగా శిక్షించి వెంటనే సస్పెండ్ వారి హక్కులను హరించే విధంగా మాట్లాడడం వికలాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉందని, కనీసం వికలాంగులనె జాలి లేకుండ అలా మాట్లాడడం సభ్య సమాజాని హర్షించే విధంగా లేదని, తల దించుకునేలా ఉందని ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరాగం కాకుండా ఉండాలంటే ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారం నాగరాజు, వీహెచ్పీఎస్ పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు గువ్వల రాము, విహెచ్పిఎస్ వెన్న చర్ల గ్రామ అధ్యక్షుడు రమేష్, విహెచ్పీఎస్ పెద్ద కార్పాముల గ్రామ అధ్యక్షుడు ఎత్తమ్ రాము, విహెచ్పిఎస్ మరికల్ గ్రామ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాము, నైబర్హుడ్ సెంటర్ కార్యకర్తలు లక్ష్మీ శిరీష బొందమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని.. ఫోన్ లలో వాట్సాప్ లలో వచ్చే మెసేజీలకు, లింకులకు, తప్పుడు సమాచారాలకు స్పందించరాదని హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సును కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీను, సైదులు, యాదమ్మ, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలికల హాస్టల్‌లో పప్పు భోజనమే దిక్కు..

- మెనూ అమలు శూన్యం. • స్థానికంగా ఉండని వార్డెన్.
- కేవీపీఎస్ సర్వేలో సమస్యలు వెలుగులోకి.



నవతెలంగాణ అచ్చంపేట

బీసీ బాలికల హస్టల్ లో విద్యార్థులకు పప్పు భోజనమే దిక్కు. మెనూ అమలు చేయడం లేదు. స్థానికంగా ఉండవలసిన వార్డను చుట్టపు వలె వారంలో 3 రోజులు వచ్చి పోతుందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండె మల్లేష్ అడ్వకేట్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్లో సమస్యల పైన కేవీపీఎస్ అధ్యయనం చేయడం జరుగుతుంది అందులో భాగం గానే శుక్రవారం పట్టణంలోని బీసీ కళాశాల బాలికల హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడారు అసంపూర్తిగా ఉన్న ప్రైవేటు భవనంలో రెండో అంతస్తులో కళాశాల హాస్టల్ నిర్వహిస్తున్నారు. 65 మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతులు, సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నాయన్నారు. రేకుల అడ్డుపెట్టి ఒక్కే హాల్ లో 30 మంది బాలికలను ఉంచుతున్నారు. ప్రమాద స్థాయిలో మెట్లు ఉన్నాయన్నారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించ కపోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలో చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీను తదితరులు ఉన్నారు.

పెండింగ్ డిఎలు ఇవ్వాలి : టీయస్ యూటిఎఫ్

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



మిగిలి పోయిన ఖాళీలలో పదోన్నతులు ఇవ్వాలి, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి, పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి.టీయస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) కొల్లాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 2023 జులై నుండి పీఆర్సి ఇవ్వకుండా గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడం జరిగిందన్నారు. అందుకు ప్రస్తుత ప్రభుత్వం రెండవ పిఆర్సి కమిటి నివేదికపై ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి 33 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్సిని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న 4 డిఎ లను వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.బదిలీ అయిన ఎస్జిటి ఉపాధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేయాలని, అవసరమైన మేరకు తాత్కాలిక ఉపాధ్యాయులను(విద్య వాలంటీర్లను) నియమించాలని,ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు.జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, ఈయల్స్ సరెండర్ తదితర బిల్స్ చాలాకాలంగా ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్నందున వాటిని ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలన్నారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి రబ్బానిపాష,జిల్లా నాయకులు మహమ్మద్,కుర్బాన్ అలీ,వెంకటేశ్వర్లు, రుక్మద్దీన్,బజీర్,శ్రీరాం నాయక్,వేణుమాధవ్ గౌడు తదితరులు పాల్గొన్నారు.



పూర్తిస్థాయిలో ..
సాగునీరందించాలి : సీపీఐ(ఎం)

మక్తల్ : పూర్తిస్థాయిలో సాగు నీరందించేందుకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ.ఆంజనేయులు కోరారు. శుక్రవారం జిల్లాలో ప్రధాన సాగునీటి సదుపాయం ఉన్న సంగంబండను సీపీఐ(ఎం) నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పెండిం గ్‌లో ఉన్న లెవెల్ కెనాల్‌ను పరిశీలించారు. ఇటీవల నూతనంగా ఏర్పడ్డ కాం గ్రెస్ ప్రభుత్వంలో లెవెల్ కెనాల్‌లో ఉన్న అడ్డంకిని తొలగించి దాదాపు 5వేల ఎకరాలకు 7గ్రామాలకు సాగునీరందించడాన్నిహర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మెయిం టెనెన్స్, కాలువల మెయిన్టెనెన్స్ చేపట్టి పూర్తి స్థాయిలో సాగు నీరందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం జిల్లాకార్యదర్శి జీ. వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు పీ.ఆంజ నేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సీఆర్ గోవింద్‌రాజ్ పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



ఊట్కూర్‌లో..



మక్తల్‌లో..

నవ తెలంగాణ - ఊట్కూర్/ మక్తల్

కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో కార్గిల్ విజయ్ దివాస్ విద్యార్థులు పిరమిడ్ వేసి జాతీయ జెండాను చేతితో పట్టుకొని అమర జవానులకు నివాళు లర్పిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్ మాట్లాడుతూ కార్గిల్ విజయ దినోత్సవం ప్రతి ఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుందని పేర్కొన్నారు. 1999, జూలై 26 న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై సాధించిన విజయానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. అలాగే మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఓంనగర్ కార్గిల్ చౌరస్తా యువత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు ఘన నివాళులర్పి ంచారు. అనంతరం మండలంలోని పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న కానిస్టే బుళ్ల బషీర్ దేవేందర్ లను శాలువాతో సన్మానం చేశారు. ఆయా కార్యక్ర మాల్లో ఉపాధ్యాయ బృందం కిషోర్ కుమార్, రమేష్ , గోపాల్ ,మనోహర్, హర్షద్, సత్యపాల్, బన్నేష్, కిరణ్, నరేష్, శేఖర్ , విద్యార్థులు, యువకులు హర్షవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, అరవింద్, మధు వెంకటేష్ రెడ్డి. లైన్స్ క్లబ్ కార్యదర్శి చంద్రకంటి వసంత, మాజీ ఎంపీటీసీ సభ్యులు దొబ్బలి హనుమంతు, లైన్స్ క్లబ్ సభ్యులు శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో ..

కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన అమరజవాన్లకు లయన్స్ క్లబ్ మఖ్తల్ అధ్యక్షుడు డీవీ చారి ఘనంగా నివాళులు అర్పించారు. లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని లయన్స్ క్లబ్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల త్యాగాలకు గుర్తుగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆ తర్వాత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి మాట్లాడుతూ... కార్గిల్ విజయ్ దివస్ కు నేటితో 25 ఏళ్లు పూర్త యిందని, 1999లో కార్గిల్ వద్ద పాకిస్తాన్ అక్రమ చొరబాటుకు ప్రయ త్నించగా.. భారత జవాన్లు అత్యంత కఠిన పరిస్థితుల్లో పోరాడి పాకిస్థాన్ ను మట్టికరిపించారని, దీంతో పాక్ దళాలు తోకముడిచాయన్నారు. భారత జవాన్ల వీరోచిత పోరాటానికి స్ఫూర్తిగా ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటామని, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళు లర్పించడంతో పాటు వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశా ధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు కోళ్ళ వెంకటేష్, గవినోళ్ల జైపాల్‌రెడ్డి, చందాపురం చంద్రశేఖర్, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మామిళ్ల పృథ్వీ రాజ్, రవికుమార్ గౌడ్, శరణప్ప, పీఈటీ అంబ్రేశ్, శాంతినికేతన్, భారతీయ విద్యా నికేతన్ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా గోపాల్‌నాయక్



నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండల విద్యాధికారిగా గోపాల నాయక్ శుక్రవారం బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ప్రతి పని పూర్తిచేయడమే లక్ష్యంగా భావి స్తున్నానని తెలిపారు. ప్రతి పాఠశాలను సంద ర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలను పాఠశాలలలో వందశాతం అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈయన ఒక్కరే ఏడు మండలాలకు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిం చడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జానయ్య, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు, విద్యాధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

రాస్తారోకో ..



నారాయణపేట : నారాయణపేట మండలంలోని కోటకొండ, అభంగాపూర్, బండ గొండ, తిరుమలాపూర్, గనిమో నిబండ, బూ నీడు గ్రామాలకు నిలిపి వేసిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధ రించాలని కోరుతూ పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా ర్థులు సింగారం చౌరస్తాలో విద్యార్థులు రాసారోకో నిర్వహించారు. ఈ సంద ర్భంగా నారా యణపేట ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ రాస్తారోకో వద్దకు చేరుకొని విద్యార్థుల సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌక ర్యం కల్పించాలని కోరారు. డిపో ఇన్చార్జి మాట్లాడుతూ సోమవారం నుంచి బస్సులను యథావిధిగా కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ , వివిధ గ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100పై వీడియో కాన్ఫరెన్స్





నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ శుక్రవారం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు డయల్ 100 కాల్స్ పనితీరుకు సంబంధించిన సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ డయల్ 100 కాల్స్ వచ్చేటప్పుడు ఏర్పడే సమస్యలు ఎస్పీ లను అడిగి తెలుసుకున్నారు. తక్షణ స్పందన, కాల్స్ వేగవంతంగా స్పందించి బాధితులకు సహాయం అందించాలని, ఎస్హెచ్ఓలు డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు వాటిని మానిటర్ చేయాలని, జిల్లా పరిధిలో బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బందికి విధిగా వర్క్ షాప్స్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ , డీఎస్పీ ఎన్.లింగయ్య, సర్కిల్ ఆఫీసులలో సిఐలు, ఎస్ఐలు, డయల్ 100 సిబంది, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, కృష్ణదేవ్, రాజు, సునిత, నవీన్, ఐటీ కోర్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలతో అధిక దిగుబడులు : కలెక్టర్



మరికల్‌లో..



ధన్వాడలో..

నవతెలంగాణ - మరికల్ / ధన్వాడ

ఆయిల్ పామ్ తోటలతోనే అధిక దిగుబడులు సాధిం చవచ్చని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో రైతులు గౌని మోహన్ రెడ్డి, గౌని వినీతమ్మ, సాగుచేసిన ఆయిల్ పామ్ తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఆయిల్ పామ్ తోటలను పెంచి రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా గత మూడేళ్ల నుండి రైతులు సాగు చేసిన ఆయిల్ పామ్ పంటల సాగు పద్ధతులు దిగుబడి తదితర వాటిపై మాట్లాడారు. అనంతరం మరో రైతు స్వర్ణ సుధాకర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో గత నాలుగేళ్ల నుంచి సాగుచేసిన ఆయిల్ పామ్ తోటను కలెక్టర్ పరిశీలించి ఆయిల్ పామ్ పంట సబ్సిడీ ప్రభుత్వ నుంచి వచ్చే సబ్సిడీ, పంట దిగుబడి, మార్కెటింగ్ తదితర వాటిపై చర్చించారు. అనం తరం కన్మనూరులోని 45 ఎకరాల స్థలంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, వాటి వయస్సు రైతులకు పంపిణీ చేసే విధానం పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఆయిల్ఫెడ్ జిల్లా మేనేజర్, హార్టికల్చర్ ఆఫీసర్స్, ఆయిల్ఫెడ్ స్టాఫ్, మైక్రో ఇరిగేషన్ డీ. సీ. ఊస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందించిన కలెక్టర్

ధన్వాడ కేజీబీవీ విద్యార్థినులు జాతీయ స్థాయిలో రాణించి ఎనిమిది బంగారు పథకాలు నేడు 7 రజత పథకాలు ఐదు బ్రోం జూ పథకాలు సాధించారని డీవైఎస్ఓ కలెక్టర్‌కు తెలిపారు. వారి ఆటను పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ తిలకించి విద్యార్థినులకు అభినం దించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి మె రుగైన శిక్షణకు మహిళా రెజ్లింగ్ అకాడమీని కేజీబీవీ ప్రాంగ ణంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి డీవైఎస్ఓ వెంకటేష్ విన్నవించినారు. ఈ సందర్భంగా పద్మ నళిని, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.

నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

హత్య నేరం రుజువైనందున నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష , రూ. 21 వేల జరిమానా విధించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ శుక్రవారం తేది 26 -7-2024 నాడు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామనికి చెందిన ఫిర్యాదుదారుడు వెంకటరెడ్డి తండ్రి హన్మి రెడ్డి చిన్న తమ్ముడైన మల్లంగారి లక్ష్మారెడ్డి తండ్రి హమ్మి రెడ్డి కొండాపూర్ లోని వ్యవసాయ పొలం దగ్గరలోని పిలిరి వాగు దగ్గర మా తమ్ముడు చనిపో యినాడని తెలిసి తేది 5 -2 -2023న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ధన్వాడ ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. నిందితుడు బతికే అనంతయ్య తండ్రి బతికే భగవంతు వయస్సు 42 సంవత్సరాలు హత్య చేయబడ్డ వ్యక్తి లక్ష్మారెడ్డి(39)తో రెండేళ్ల క్రితం లక్ష రూపాయలు అప్పుగా తీసుకొనగా అవి మొత్తం రూ. 1లక్ష 40 వేలు అయ్యాయని, తిరిగి ఇవ్వమని లక్ష్మారెడ్డి నిందితుని పలుమార్లు అడగగా డబ్బులు ఇస్తానని పొలం దగ్గరికి తీసుకెళ్లి మద్యం సేవించి మత్తులో ఉండగా లక్ష్మారెడ్డిని అనంతయ్య కర్రతో, రాయితో, కొడవలితో బలంగా కొట్టి చంపాడని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప 21 మంది సాక్షులను విచారించి వాదనలను వినిపించారు. ప్రస్తుత ఎస్ఐ రమేష్, , సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శంకరయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అరవింద్ కుమార్, పీసీ రామాం జనేయులు, ఆర్.హనుమంతు ,హెచ్ జీ సమాన్స్ సర్వ్ చేసి సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా నిందితునిపై నేర నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం శిక్ష ఖరారు చేసి



నట్లు ఎస్పీ తెలిపారు. నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఓపెన్ ఇంటర్,ఎస్సెస్సీలో అడ్మిషన్‌కు అవకాశం

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో మధ్యలోనే చదువు నిలిపివేసిన విద్యార్థులు ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీలో చేరేందుకు అవకాశం ఉందని డీఈఓ ఎం ఏ ఘని , జిల్లా టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్ 10లోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎస్సెస్సీ వారికి రిజిస్ట్రేషన్ రూ.150, అడ్మిషన్ ఫీజు రూ.వెయ్యి, ఇంటర్ వారికి రిజి స్ట్రేషన్ రూ.300, అడ్మిషన్ రూ.1,200 ఉంటుంని అన్నారు. ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఫీజులు ఉంటాయని చెప్పారు. అవగాహనకు సంబంధిత ఏ 1 కోఆర్డినేటర్లను సంప్రదించాలని కోరారు.

రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసా గిస్తామని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయ కులు రామాంజనేయులు అన్నారు. మండల కేంద్ర మైన ఊట్కూర్‌లో సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ నాయ కులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భ ంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పీ. రామాంజనేయులు , అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు మాట్లాడుతూ ఈ నెల 16న ఖమ్మం లో అకాల మరణం పొందిన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాప్రతి కేంద్ర కమిటీ స భ్యులు కేంద్ర కమిషన్ చైర్మన్ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ రాష్ట్రస్థాయి సంతాప సభను జూలై 28న ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 50 ఏళ్ల ఉద్యమ కెరటం పీడిత తాడిత గిరిజన ప్రజల రైతాంగ ఉద్యమ సారథి అకాల మరణంతో ఓ త్యాగ ధనున్ని కోల్పోవడం జరిగిం దన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని ఈ 50 ఏళ్లలో ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించారన్నారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో రైతుల గిట్టుబాటు ధరలు, స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ హద్దు సరిహద్దుల్లో జరిగిన రైతాంగ పోరాటంలో సారథ్యం వహించే విజయం సాధించారన్నారు. అతని ఆశయ సాధన కోసం పోరాట నిర్మాణాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 28వ రోజు జరిగే సంతాప సభలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ,రాష్ట్ర కార్యదర్శి పీ. రంగారావు ,కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ , ఏ ఐపీ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐపీకేఎంఎస్ మండల అధ్యక్షులు నాయ కులు చెన్నప్ప కోరారు. కార్యక్ర మంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు నారాయణ , వెంకటయ్య అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల సిబ్బందికి..
మెరుగైన వైద్య సేవలందించాలి

- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్



నవతెలంగాణ - నారాయణపేట

వసతి గృహాలలో పని చేసే నాలుగో తరగతి సిబ్బందికి మెరుగైన వైద్య సేవలందించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం (ఆనంద నిలయం) లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాలలో పని చేస్తున్న సిబ్బందికి వైద్య శిబిరంలో టైఫాయిడ్, మలేరియా, థైరాయిడ్, హెచ్బిఎఫ్ఏజీ, షుగర్ తదితర పది రకాల వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని, వైద్య శిబిరాలను సిబ్బంది సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఆనంద నిలయంలోని స్టోర్ రూమ్ ను, పరిస రాలను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని ఈ సందర్భంగా తెలిపారు. వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. గుడ్డు, చికెన్ ఎప్పుడెప్పుడు వడ్డిస్తారని ప్రశ్నించారు. శుక్రవారం ఉదయం అల్పాహారం ఏం ఇచ్చారని, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏం ఏం ఇస్తారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కే.సౌభాగ్య లక్ష్మి, డిఆర్డిఓ రాజేశ్వరి, వైద్యులు నర్సింహరావు సగరి, నవ్య దీప్తి, ల్యాబ్ టెక్నీషియన్లు దశరథ్, నరేష్, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



ఊట్కూర్‌లో..

మక్తల్/ ఊట్కూర్ : మక్తల్ పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యముతో బాధపడి, చికిత్స పొందిన మక్తల్ , మాగ నూర్ , ఉట్కూరు, నర్వ , కృష్ణ మండలాలకు చెందిన అర్జీదారులకు, ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి అందిన చెక్కులను శుక్రవారం మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు ఏ ఆరోగ్య సమస్య ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆదుకుంటుందని అన్నారు. అలాగే ఊట్కూర్ మండలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మక్తల్ నియో జకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో.. కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి నాయకులు , మండల నాయ కులు, కార్యకర్తలు , లబ్ధిదారులు, ఊట్కూర్ ఎంపీడీవో ధనంజయ గౌడ్ , ఎంపీడీవో కార్యాలయం అధికారులు తోపాటు కాంగ్రెస్ మండల అధ్య క్షులు విగ్నేశ్వర్ రెడ్డి , నాయకులు ,మాజీ వార్డ్ మెంబర్ సమీ , వివిధ గ్రామాల లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..

తక్కువ నిధులు కేటాయించడం.. విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ , బడ్జెట్ పత్రాల దహనం



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అతి తక్కువ నిధులు 7.31 శాతం (21,292 కోట్లు) మాత్రమే కేటాయించడం అంటే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడమే అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ అన్నారు. శుక్రవారం విద్య రంగానికి తక్కువ బడ్జెట్ ని కేటాయించడాన్ని నిరసిస్తూ 30 శాతం నిధులు కేటాయించాలని కో రుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో చాలా వివక్ష చూపారన్నారు. 7.31 శాతం (21,292 కోట్లు) అతి తక్కువ నిధులు కేటాయించి విద్యార ంగానికి అన్యాయం చేశారని పేర్కొన్నారు. గత పదేళ్ళలో విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లలో విద్యారంగం మొత్తం నిర్వీర్యమైందని, గత ప్రభుత్వం ఉద్దేశపూ ర్వకంగానే విద్యారంగానికి వివక్ష చూపుతున్నదని విద్యార్థులు, ప్రజలు ఏకమై ఆ ప్రభుత్వాన్ని కూలగొట్టి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజా ప్రభుత్వమని, సంక్షేమ ప్రభుత్వమని విద్యారంగానికి బడ్జెట్లో 15 శాతం నిధులు తప్పనిసరిగా ఇస్తామని, ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి తీరా చూస్తే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు.. బడ్జెట్లో విద్యకు కేటాయించలేదన్నారు. నిధులు పెంచలేదంటే కొత్తగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, మెడికల్, పాలిటెక్నిక్ కళాశాలలు లేవని స్పష్టంగా అర్థమైతున్నదని అన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు, మెస్ బకాయిలు, మౌలిక సదుపాయాలకు ఏ మాత్రం సరిపోయే పరిస్థితి లేదని వాపోయారు.కేటాయించిన కొద్ది పాటి నిధులు అధ్యాపకుల, ఉపాధ్యాయుల, ప్రొఫె సర్ల జీతాలకే సరిపోతాయని అన్నారు. విశ్వవిద్యా లయాల అభివృద్ధికి కేవలం రూ. 500 కోట్లు కేటా యి ంచడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేయడం సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాల కులు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యను ప్రోత్సహించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 30 శాతం నిధులు కేటాయిస్తే తప్పా ఇంత వరకు విద్యకు జరిగిన నష్టం సరి చేయలేమని పేర్కొన్నారు. అందుకే ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తక్కువ నిధులు 7.31 శాతం (21,292 కోట్లు) మాత్రమే కేటాయించడం అంటే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.తక్షణమే రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారం గానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన లు చేస్తామని, అవసరం అయితే అసెంబ్లీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం , పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు మహేష్, సురేష్, విటల్ పాల్, లక్ష్మణ్, మోహన్, అనురాధ, రేణుక, నందిని, గీత,భూమిక, భవాని, దీప, చరణ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com



మెను ప్రకారం భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - నారాయణపేట

మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, మండల కార్యదర్శి జోషి డిమాండ్ చేశారు. శుక్రవారం స్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల , హైస్కూల్లో విద్యారంగ సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు , మండల కార్యదర్శిలు మాట్లాడుతూ కళాశాల, హైస్కూల్ మధ్యలో ఉన్న నీ ట్యాంక్ పెచ్చులు ఊడీ సీకులు బయటకు వచ్చి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకొని ఉన్నదని అన్నారు. ఎప్పుడు పడిపోతుందో తెలియడంలేదని, అక్కడనే చుట్టు పక్కల కళాశాల, పాఠశాల విద్యార్థులు పేర్కొంటున్నారన్నారు.ఎప్పుడు ఏ ప్రమా దం పొంచి ఉందోనని విద్యార్థులు వాపోతున్నారన్నారు. వెంటనే ఈ నీటి ట్యాంక్‌ని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. స్కూల్ కి ప్రహరీ, గేట్ లేనందున బయటి వ్యక్తులు వచ్చి స్కూల్, కాలేజీ ముందు రాత్రి సమయాలలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దుర్వాసన వస్తుందని, విద్యార్థులకు మరుగు దోడ్లు లేక విద్యార్థులు పంట పొలం లోకి వెళ్తూ ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. కళాశాల భవనంచుట్టూ , స్కూల్ గ్రౌండ్ లో మొత్తం గడ్డితో నిండి ఉండడంతో విష సర్పాలు సంచరించే ప్రమదం ఉందన్నారు. పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. విద్యార్థులకు తరగతి గదులు సరిపోవడం లేదని, అదునపు గదులు నిర్మించాలని విద్యార్థులకు అందించే మెనూ ప్రకారం భో జనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనకార్మికుల జీతాలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అశోక్, కన్యప్ప,మాహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కోయిల్ సాగర్ కాలువలకు నీటి విడుదల



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రం నుంచి కోయిల్ సాగర్‌కు 17 కిలోమీటర్ల సమీపంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి శుక్రవారం ఆయకట్టు రైతులకు ఖరీఫ్ పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డిలు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి, కుంగిపోయిందన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందని అన్నారు. ఈ సందర్భంగా నీటిని విడుదల చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులు, గ్రామస్తులు, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ డీసీసీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు, సూర్య మోహన్ రెడ్డి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి ,మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు హరీష్, రామకృష్ణారెడ్డి,ట్రైసన్ రఘు,కె నాగరాజ్, జె మల్లయ్య, జి మల్లేష్, గోవర్ధన్, గోప చెన్నయ్య, జింగిడి అంజి, రామకృష్ణ, జె మల్లయ్య, ఎల్ రాములు, 449 భూ బాధితులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నారాయణపేట జిల్లా పరిధిలోని మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులుకు భూమి కేటాయించాలి

- విశ్రాంత పీఈటీ బీ.గోపాలం



మక్తల్ : రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణరకు 400 గజాలు ప్రభుత్వ పరంగా భూమిని కేటాయించాలని అధ్యక్షుడు విశ్రాంత పీఈటీ బీ.గోపాలం, ప్రధాన కార్యదర్శి బీ. భాస్కర్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మక్తల్ పట్టణంలో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వారం రోజుల్లో మీ పెన్షనర్స్ సంఘానికి భవన నిర్మాణంకు స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ ఎమ్మెల్యేకు రిటైర్డ్ ఎంప్లాయిస్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతినెల రెండవ శనివారం పెన్షనర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని, రిటైర్డ్ ఎంప్లాయిస్ మొత్తం మక్తల్ లో 450 మంది ఉన్నామని, ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారంతో భవన నిర్మాణం చేపడతామని బీ.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బీ .భాస్కర్ ,జిల్లా బాధ్యులు సూర్య ప్రకాష్, సయ్యద్ మౌలానా, మల్లికార్జున్, కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీఓకు ఘన సన్మానం



మక్తల్ : మండల కేంద్రంలో ఎస్.టీ. ఓ కార్యాలయాల్లో నూతనంగా ఎస్ టీ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్‌ను శుక్రవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్ష,కార్యదర్శులు బీ.గోపాలం, బీ. భాస్కర్ కలిసి ఎస్.టీ.ఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఎంప్లా యిస్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్‌టీఓ సుధాకర్ సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడు బీ.గోపాలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బీ. భాస్కర్, సభ్యులు మల్లికార్జున్, సూర్య ప్రకాష్, కిష్టయ్య గౌడ్, సయ్యద్ మౌలానా, సిద్ధి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మెహందీ ఫంక్షన్

నవతెలంగాణ - నారాయణపేట

సంస్కృతి, సాంప్రదాయాలను చిన్నారులకు తెలియజేయడంలో భాగంగా ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని హంసవాహిని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెహిందీ ఉత్సవం నిర్వహించారు. ఒకరోజు ముందే గోరింటాకులను దంచి పొడి చేసి నీటిలో నానబెట్టి మరుసటి రోజు చిన్నారులు చేతులకు గోరింటాకును అందంగా అలంక రించు కుంటారు. ఈ విధంగా గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను అధ్యాపకులు చిన్నారులకు తెలియచేశారు. వర్షాకాలంలో నీటితో తడిచిన చేస్తులు, గొర్లు దెబ్బతినకుండా సహకరిస్తుందన్నారు. ఎర్రగా పండిన చేతులను చూసి చిన్నారుల మొహంలో ఆనందం వెల్లి విరిసింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, సౌజన్య, అమల, శిరీష, అఖిల, భారతి, శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నవతెలంగాణ - నారాయణపేట



విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన సాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని గడిమున్కన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండల పరిషత్ యూపీఎస్‌ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు పాఠాలు బోధించాలని అన్నారు. తరగతి గదులు హాజరు రిజిస్టరును పరిశీలించారు. అనంతరం మధ్యల బీడు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన హార్టికల్చర్ ప్లాంటేషన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం : కలెక్టర్

జోగులాంబ గద్వాల : మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా లక్ష్యం మేరకు.. రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా / మండల మహిళ సమాఖ్య సభ్యులు, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థి కంగా అభివృద్ధి చెందేందుకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరుగు తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహిం చుకో వడానికి 6675 యూనిట్లకు రూ. 54.04 ఓట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ యూనిట్స్, మీ-సేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, పౌల్ట్రీ, ఫిష్ యూనిట్స్, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ రంగంలో కస్టమర్ హైర్ సెంటర్ ద్వారా ట్రాక్టర్లతో పాటు ఇతర వ్యవసాయ ఉపకరణాలు రైతులకు అద్దెకు అందించే విధంగా యూనిట్ లను గ్రౌండ్ చేయాలన్నారు.లబ్ధిదారుల ఎంపికను సంబం ధిత శాఖల అధికారులు పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు.ఎంపికైన లబ్ధిదారుల జాబితాను వెంటనే బ్యాంకర్లకు పంపి, బ్యాంకుల ద్వారా రుణాలుమంజూ ర య్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇట్టి లక్ష్యాలను సాధిం చేందుకు ఏపీఎంలు, డీపీఎంలు పూర్తి బాధ్యతతో క్షేత్రస్థా యిలో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు డి ఆర్ డి ఓ నర్సింగ రావు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ నరసింహులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు విలాస్‌రావు, రామ్మూర్తి, ఏపీఎం లు, డీపీఎం లు, బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను పరిష్కరించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ధరూర్



మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత కార్డులు లేకపోవడంతో ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలకు ప్రజలు దూరమవుతున్నారని అన్నారు. దివ్యాంగులు, వృ ద్ధులు దరఖాస్తు చేసుకున్న పింఛన్లు మంజూరు చేయలేదని, అన్ని అర్హతలను ఉన్నప్పటికీ పింఛన్లు పంపిణీ చేయకపోవడం సరి కాదన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి పెండింగ్లో ఉన్న రూ. 45 లక్షలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో డ్రైనేజీల నిర్మాణం చేయకపోవడంతో మురుగునీరు రోడ్ల పైకి వచ్చి అంటువ్యాధుల ప్రభలుతున్నాయని, తక్షణమే డ్రైనేజీల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున అన్ని పీహెచ్‌సీలలో రోగుల సంఖ్యాకు అనుగుణంగా వైద్యులను, వైద్య పరికరాలను అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోనే రహదారులు అధ్వానంగా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటించి వీధిలైట్లు పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతమూడు సంవత్సరాలగా ఓనర్ షిప్ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడంతో సొంతిల్లు కలిగిన వారు వివిధ రకాల రుణాలకు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఓనర్స్ సర్టిఫికెట్ల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే నీటిని ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు చేసి గ్రామాలలోని మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దేవదాసు , మండల కమిటీ సభ్యులు మేకల నరసింహులు , తిమ్మప్ప , గోవిందు , ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మత్తుకు దూరంగా ఉండాలి : ఏఎస్ఐ

నవతెలంగాణ - నారాయణపేట



ప్రజలు మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. పట్టణ శివారులో గల నక్క రామయ్య కాలనీలో పోలీస్ కళాబృందం ప్రజలకు మత్తు పదార్థాలు అయిన డ్రగ్స్, గంజాయి, గుడుంబా తదితర వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూడ నమ్మకాలు, మహిళల పై వేధింపులు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు పలు సామాజిక అంశాలపై మాటల ద్వారా పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలు అయినా గంజాయి, డ్రగ్స్, మద్యం, గుడుంబా, గుట్కాలు మొదలగు వాటికి దూరంగా ఉండాలన్నారు. వాటి వల్ల ఆరోగ్యాలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒక వేళ సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, ప్రజలు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

- బీఎస్పీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌నాయక్



మల్దకల్ : రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 122వ రిజర్వేషన్స్ డే ను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కొల్హాపూర్ సంస్థానానికి రాజైన చత్రపతి సాహు మహారాజ్ తన సంస్థానంలో బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను 1902 జులై 26 న కేటాయించడం జరిగిందన్నారు. అంతకుముందు మొట్టమొదటి సామాజిక విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలోని ప్రజలకు విద్యను అందించడం జరిగిందన్నారు. అనంతరం చత్రపతి సాహు మహారాజ్ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల తో పాటు కళాశాల విద్యను ఆయన సంస్థానంలో పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. విద్యతోపాటు రిజర్వేషన్లను కూడా కల్పించడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, చత్రపతి సాహు మహారాజ్ గార్ల స్ఫూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు 1932లో రెండు ఓట్ల విధానాన్ని (కమ్యూనల్ అవార్డు), షెడ్యూల్ క్యాస్ట్ లకు ప్రత్యేక నియోజకవర్గం ప్రత్యేక సెటిల్మెంట్ విధానం లాంటి హక్కులను సాధించి పెట్టడం జరిగిందన్నారు. రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ పూనే ఎర్రవాడ జైల్లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఫలితంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గాంధీల మధ్య పూనా ఒప్పందం జరగడంతో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు సాధించిన రెండు ఓట్ల విధానం, షెడ్యూల్ క్యాస్ట్ లకు ప్రత్యేక నియోజకవర్గాలు, ప్రత్యేక సెటిల్మెంట్ విధానం లాంటి హక్కులు కోల్పోవడం జరిగిందన్నారు. అనంతరం రాజ్యాంగంలో రిజర్వేషన్ల గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా జనాభా దామాషా ప్రకారం ప్రజలకు రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కువ జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లను కూడా కల్పించాలన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అని చెప్పుకుంటున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి అనంతరం రాజకీయ రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేశ్ , నాయకులు రాజు, యాకొబు, ఆధాము, పేతురు, రోహిత్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు పోరాడుదాం : కేఎన్‌పీఎస్

నవ తెలంగాణ - మక్తల్



దళిత అమరుల ఆశయాల కోసం పొరాడాలని కేఎన్‌పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో మక్తల్‌లో దళిత అమరవీరుల సంస్మ రణ సభ నిర్వహించారు. ఈ సభకు కేఎన్ పీఎస్ కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ ఆహ్వానం పలి కారు. ఉపాధ్యక్షులు లింగన్న సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి , బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. బాధి తుల పక్షాన నిలబడి అగ్రకుల తత్వానికి వ్యతిరేకంగా పోరాడడం ప్రస్తుతం మన కర్తవమని దాన్ని కేఎన్‌పీఎస్ నిర్వర్తిస్తున్నదని అన్నారు. పీడిత కులాల పై జరిగే దాడులను ముక్తకంఠంతో అందరం ఖండించవలసి ఉందన్నారు. ఐక్యంగా ముందుకు పోవలసిన అవసరం ఉన్నదని అన్నారు. అంతకుముందు కార్యవర్గ సభ్యులు బండారి నరసప్ప మాట్లాడుతూ దళితులు అగ్రకులాల దాడులకు బలై వారు మనకిచ్చిన పోరాట సందేశాలను, కారంచేడు చుండూరు వేంపెంట లక్ష్మి పేట తదితర సంఘటనల ఆధారంగా వివరించారు. జిల్లా కోశాధికారి నారా యణ మాట్లాడుతూ అగ్రకుల వారు అగ్రకుల భావ జాలం పీడిత కులాల మధ్యన వైరుధ్యాలను సృష్టి స్తుందని , పీడిత కులాల ప్రజలు తిప్పికొట్టాలని పి లుపు నిచ్చారు. సభాధ్యక్షులు లింగన్న మాట్లాడుతూ వారి ఆశయాలను సాధించేందుకు పోరాటమే మార్గ మని, కుల నిర్మూలన కోసం అగ్రకుల భావజాలానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మాట్లాడుతూ కుల నిర్మూలన పోరాట సమితి పీడిత కులాలను ఐక్యం చేస్తూ దళితులపై అగ్రకులాల దాడులను ఖండిస్తూ ముందుకు పోతున్నదన్నారు. ప్రస్తుతం మత భావజాలం ముందుకు వచ్చి దళితులపై సాంస్కృతిక దాడిని అగ్రకుల భావజాల దాడిని ఏకకాలంలో కొనసాగిస్తున్నదని, దీనికి వ్యతిరేకంగ సమాజం నిలబడవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగప్ప, మాజీ సర్పంచ్ రాజు, రమేష్, డీ.చంద్రశేఖర్‌లతో పాటు దాదాపు 50 మంది పాల్గొన్నారు. అంతకుముందు దళిత అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు వందన సమర్పణతో సభను ముగించారు.

మొక్కలతోనే బావితరాలకు భవిష్యత్ : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, తద్వారనే బావితారలకు మంచి భవిష్యత్ అందించగలమని ఎస్పీ టీ. శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా బావించి మొక్కలు నాటాలని, పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్ధేశిత మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయాల ఆవరణలో మొత్తం 605 మొక్కలు నాటినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటేష్, హరీఫ్, సూపరింటెండ్ నాయిం, టౌన్ ఎస్సై శ్రీనివాస్, రూరల్ ఎస్సై పర్వతాలు, ఎస్సై లు రజిత , జి.రజిత, ఆర్. ఎస్ఐలు విజయ్ భాస్కర్, చంద్ర కాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓబులంపల్లి మొక్కల పంపిణీ

నవతెలంగాణ - ధరూర్



ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వసంత్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఇంటి ముందర ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, చెట్లే ప్రగతికి మెట్లు అన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ సురేష్, సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలు ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వివిధ గ్రామాల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా ఇదే పాఠశాలలు ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కృష్ణ గౌడ్ పాఠశాలకు ఒక బీరువా విరాళంగా అందజేశారు. ఆయనకు పాఠశాల సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి : ఎంపీఓలు



నవ తెలంగాణ - ఉండవల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మానవపాడు, ఉండవల్లి ఎంపీఓలు భాస్కర్, తిరుపతన్నలు సూచించారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నారాయణపురంలో పరిసరాలను పరిశీలించారు. గ్రామాలలో పరిశుభ్రత దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. మురికి నీరు, చెత్త సేకరణ వంటివి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో పాల్గొంచుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తంగడగిలో వైద్య శిబిరం

నవ తెలంగాణ - క్రిష్ణా

తంగడగి వీరాంజనేయ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని తంగడగి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నవోదయ మెడికల్ డెంటల్ కాలేజీ రాయచూర్ ఆస్పత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్ సోమనాథ్ రెడ్డి బృందంచే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి, దంత, చెవి, ఆర్థోపెడిక్, కార్డియోలజీ, ఈసీజీ, బీపీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందులను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మెగా శిబిరాన్ని చుట్టూపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.